అడల్ట్స్ ఓన్లీ కథ A

# ఊహల పల్లకిలో

**కోలపల్లి ఈశ్వర్**


స్వర్గాన్ని మరపించే సరస నృత్య వేదిక మీద జంట నృత్యం ముగిసింది. శ్రీహర్ష అలసటగా పక్కకు తిరిగి పడుకున్నాడు.

నిరుపమ దీర్ఘంగా నిశ్వసించింది.

శ్రీహర్ష తలతిప్పి భార్య ముఖంలోకి చూసి చిలిపిగా కన్ను గీటాడు. ''ఈరోజు నువ్వు మరింతగా ముద్దొస్తుండేసరికి త్వరగా వదలాలనిపించలేదు''

నిరుపమ నవ్వలేక నవ్వింది.

ఆ సమయంలో ఆమె నవ్వలేక నవ్వటం కాదు-హాయిగా నవ్వుకుని భర్తను లతలాగా అల్లుకుపోవాలి.



ముందస్తుగా ముద్దులతో ముంచెత్తుతూ తన సంతృప్తిని తెలియచేయాలి కానీ, ఆమె నవ్వలేక నవ్వింది ఎందుకని?

శ్రీహర్ష ఆమెను దగ్గరగా తీసుకుని, పొదివి పట్టుకుని చెప్పాడు-లాలనగా ''నిద్రపో..''

నిరుపమ మరేం మాట్లాడకుండా కళ్లు మూసుకుంది.

అలిసిన శరీరం హాయిగా నిద్రలోకి జారుకోవాలి. అయితే తనకు ఇప్పుడిప్పుడే నిద్రరాదని ఆమెకు తెలుసు. పిచ్చి పిచ్చి ఆలోచనలు, మరెన్నో జ్ఞాపకాలు మనసును కదిలిస్తూ నిద్రను దూరం చేస్తాయి. ముఖ్యంగా 'తప్పు చేస్తున్నాను' అన్న ఫీలింగు తనను మరింత కలత చెందేలా చేస్తోంది.

ఇంతకీ తను చేస్తున్నది తప్పే కదా?

భర్తతో కలిసి బెడ్ మీద చేరాక ప్రియుడు గుర్తుకు రావటం తప్పుకాక మరేంటి?

కానీ ఈ తప్పు తప్పని తెలిసినా ఎలా తప్పించడమో తెలియడం లేదు. రాజేష్‌ని మనసులోకి రాకుండా చేయడం ఎలాగో అర్థంకావడం లేదు.

ప్రస్తుతం ఈ క్షణం కూడా నిరుపమ మనసులో రాజేష్ వున్నాడు. అతడి జ్ఞాపకాలు మదిలో కుమ్మరి పురుగులా తొలుస్తూనే వున్నాయ్.

★ ★ ★

ప్రేమ- అదొక మధురమైన భావన.

కంప్యూటర్ చదువులొచ్చాక సిటీలోని అమ్మాయిలు, అబ్బాయిల మధ్య దూరం మరింత తగ్గింది. చనువు బాగా పెరిగింది. ఒకరినొకరు రాసుకు పూసుకుని తిరగటం కూడా దాటింది. మరికొందరి మధ్య ఆ చనువు శృతిమించి స్నేహమై, స్నేహం ఇష్టమై, ఇష్టం ప్రేమగా మారుతోంది.

తనతోపాటు కంప్యూటర్స్ కోర్స్ చేసే రాజేష్‌తో నిరుపమ ప్రేమలో పడింది.

అయితే కల్చర్ ఎంత పెరిగినా, ప్రేమ వివాహాలు ఎక్కువస్థాయిలో జరగడం లేదు. అందుకు ఎన్నెన్నో కారణాలు.

''కులాంతర వివాహమైనా ఒప్పుకుని ఉండేవాడినేగానీ, రెండు మతాలకు చెందిన రాజేష్‌ని ఇంటి అల్లుడిగా చేసుకోవడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోన''ని నిరుపమ తండ్రి తేల్చి చెప్పేసాడు.

నిరుపమ ఏడ్చింది. ఆ తండ్రి కరుగలేదు.

ఆమె శ్రీహర్షను చేసుకోక తప్పలేదు.

నిరుపమ ప్రేమ విషయం తెలియని శ్రీహర్ష ఆమెను అభిమానంగానే చూసుకుంటున్నాడు.

కానీ..కానీ.. ఆమె జీవితంతో రాజీపడలేకపోతోంది. ఆమెకు నిరంతరం రాజేష్ గుర్తుకొస్తు

న్నాడు.

ముఖ్యంగా 'ఆ సమయం'లో అతడు ఆలోచనల్లోకి రావటంతో మధురమైన ఆ క్షణాలను మన స్ఫూర్తిగా అనుభవించలేకపోతుందామె.

ప్రేమ ఒకరితో, పెళ్ళి మరొకరితో అయిన వ్యక్తికి ఈ పరిస్థితి సహజమేనేమో!

'అయితే ఇలా ఎంతకాలం? శ్రీహర్షతో తన పెళ్ళి జరిగి మూడు నెలలయింది. మూడు నెలలుగా తన పరిస్థితిలో మార్పులేదు. రాజేష్‌ని ఊహల్లోంచి తప్పించలేకపోతోంది. మరి తన సమస్యకు పరిష్కారం ఏమిటి?'

మరో రెండు రోజుల తర్వాత నిరుపమ మార్కెట్‌కి వెళుతుంటే, చిరపరిచిత స్వరం చాలా దగ్గరగా "హాయ్" అంది.

ఆ స్వరం చెవులను తాకడంతోనే నాగస్వరం విన్న నాగినిలా చాలా వేగంగా తల తిప్పి చూసిందామె.

పక్కనే రాజేష్! అతడిని చూడడంతోనే ఆమె రక్తం వేడివేడిగా పరుగెత్తింది. పెదవులు మెల్లగా కదిలాయి.

రాజేష్ మాత్రం చాలా క్యాజువల్‌గా పలకరించాడు. "హాయ్! ఎలా ఉన్నావ్?"

"నేను..నేను బాగున్నాను..నువ్వెలా ఉన్నావ్?"

"కొద్దిగా దిగులుగా..అంతే.." అని నవ్వేసి, వెంటనే టాపిక్ మార్చాడు.

"ఓ ఫ్రెండ్‌ని కలిసి వెళుతుంటే నువ్వు కనిపించావ్. వెంటనే బైక్‌ని పార్క్ చేసి పరుగెత్తుకొచ్చేసాను"

ఆమెకు మాత్రం ఏ మాట్లాడాలో అర్థంకాలేదు.

అతడూ తనలాగే తన మీద ప్రేమతో దిగులుపడి ఉన్నాడని తెలిసి మనసు విషాదగీతాలాపన చేయసాగింది.

అతడే అన్నాడు "చాలా రోజులకి కలిసాం. కమాన్..అలా రెస్టారెంట్‌కి వెళ్ళి కూల్‌డ్రింక్ తాగుదాం"

ప్రతి క్షణం మనసులో కదలాడే వ్యక్తితో పది నిముషాలు మాట్లాడే అవకాశం వస్తే అది ఆనందకరమైన విషయమే కదా.

ఆమె అతడి వెంట పక్కనే దగ్గరలో ఉన్న రెస్టారెంట్‌లోకి నడిచింది.

సప్లయర్‌కి కూల్‌డ్రింక్స్ ఆర్డరిచ్చాక, ముందుకి వంగి అతడు ఆప్యాయంగా అడిగాడు. "చెప్పు నిరుపమా! మ్యారీడ్ లైఫ్ ఎలా ఉంది?"

అప్పుడైన వారి ఎదుటే మనిషిలోని దుఃఖం బయట పడుతుంది. అందులోనూ అత్యంత ప్రియమైన వారి ఎదుట ఉద్వేగాలను అసలు కంట్రోల్ చేసుకోలేరు.

మూడు నెలలుగా గుండెలోతుల్లో హిమంలా పేరుకున్న దుఃఖం అతడి పలకరింపుకి కరిగి కన్నీటి ముత్యాల్లా వారి బుగ్గల మీదకు జారాయి.

ఆమె ముఖంలోకే చూస్తున్న అతడు, ఆ కంట వొలికిన నీరు చూడగానే తడబడ్డాడు.

"నిరుపమా! ఏయ్..ఏమిటిది? ఏమయింది నీకు?"

నిరుపమ పెదవులు బిగపట్టి, దుఃఖాన్ని కంట్రోల్ చేసుకుంటూ చెప్పింది. "నేను..నేను నిన్ను మర్చిపోలేకపోతున్నాను రాజేష్! అనుక్షణం నాకు నువ్వే గుర్తుకొస్తున్నావ్."

రాజేష్ ఆమెకేసి పది సెకనుల పాటు తదేకంగా చూసాడు. ఆ తర్వాత అదోలా నవ్వాడు. "థాంక్ గాడ్, నువ్వు నన్ను పూర్తిగా మర్చిపోయావేమోనని అనుకున్నాను. అయితే నేను నీకు గుర్తున్నానన్న మాట"

ఆమె తలెత్తి రాజేష్ ముఖంలోకి చూసింది. కన్నీటి పొరల మధ్య అతడి ముఖం అస్పష్టంగానే కనిపించింది. ఆమె అతికష్టంమ్మీద గొంతు పెగల్చుకుని పలికింది- "అదేం మాట రాజేష్! నేను నిన్నెలా మరచిపోగలను..సిగ్గువిడిచి చెపుతున్నాను. నా భర్తను కలిసే క్షణంలో కూడా నాకు నువ్వే గుర్తుకువస్తున్నావ్.

కొద్దిక్షణాల మౌనం తర్వాత అతడు "నిజంగానా? నిరుపమా?" అన్నాడు.

"నా మాట మీద నీకు నమ్మకం లేదా?"

"ఛా ఛా! నిన్ను నేను నమ్మకుండా ఎలా ఉండగలను?" అన్నాక అరనిముషం తర్వాత అడిగాడు. "మరి నీకు నా మీద నమ్మకముందా?"

"నమ్మకానికన్నా ప్రేమ గొప్పది. నేను నిన్ను ప్రేమిస్తున్నాను"

"నువ్వు నన్ను ప్రేమిస్తుంటే, రేపుదయం

## ఆనందం

ఆసియా కప్ క్రికెట్ కోసం మొన్నామధ్య ఎప్పుడో కొలంబో వెళ్ళిన ప్రియాంకాచోప్రా చాలా ఆనందంతో ఉంది. ఎందుకంటే ఆమె అక్కడికెళ్ళాక విడుదలైన చిత్రం ముజ్‌సె షాదీ కరోగీ హిట్ టాక్ రావడంతో ఆమె ఆనందానికి అంతే లేకుండా పోయింది. 'ఈ చిత్రం ఇంతటి విజయం సాధించడం నమ్మలేకున్నాను. నేనిక్కడ లేనప్పుడు ఇలా జరగడం నిజంగా థ్రిల్‌గా ఉంది. సినిమాల్లో స్పెషల్ పెర్‌ఫార్మెన్స్ కోసం ఇపుడు నేను కథక్ నేర్చుకుంటున్నాను' అంటోంది ప్రియాంకాచోప్రా.



కమల్ రూమ్‌కి రాగలవా''

నిరుపమ కాస్త ఆశ్చర్యంగా ''కమల్ రూమ్‌కా..ఎందుకు?'' అంది.


''అదేమీ అడగొద్దు. నువ్వు నన్ను నిజంగా ఇప్పటికీ ప్రేమిస్తుంటే, రేపుదయం పదకొండు గంటలకు కమల్ రూమ్‌కి రావాలి. అంతే''

ఆమె కొద్దిక్షణాలు ఆలోచించాక నిలువుగా తలాడిస్తూ చెప్పింది. ''వస్తాను''

కూల్‌డ్రింక్ తాగాక ఇద్దరూ రెస్టారెంట్‌లోంచి బయటకు నడిచారు.

★★★

కమల్ కంప్యూటర్ కోర్స్ చేస్తూనే పార్ట్‌టైమ్ జాబ్ చేస్తుండడంతో ఒక్కడే రూమ్‌లో ఉంటున్నాడు.



రాజేష్‌తో కలిసి ఓసారి కమల్ బర్త్‌డే పార్టీకి ఆ రూమ్‌కి వచ్చింది.

## అప్పుడే పెళ్ళా?

ఎందుకంటే సినిమా తారలు మూడు పదులు దాటిపోతున్నా ఇంకా పెళ్ళిమాట ఎత్తరు. ఎప్పుడు అడిగినా నాకప్పుడే పెళ్లేంటి? అంటుంటారు. ఇప్పుడు డేరింగ్ హీరోయిన్ మహిమా చౌదరి కూడా ఇలాగే అంటోంది. 'నేను ఐదేళ్ల వరకూ పెళ్లి గురించి ఆలోచించడం లేదు. అది నా వ్యక్తిగత విషయం' అంటోంది.

అందువల్లే ఎలాంటి ఇబ్బందిపడకుండా ఆమె ఆ గదికి చేరుకుంది.

కాలింగ్‌బెల్ కొట్టగానే రాజేష్ తలుపు తీసాడు. ఆమెను చూడడంతోనే అతడి ముఖంలో మెరుపు కనిపించింది. ''వాహ్! కరక్ట్ టైమ్‌కే వచ్చావ్'' అన్నాడు అతడు.

నిరుపమ బదులుగా నవ్వి లోపలికి అడుగుపెడుతూ, రూమ్‌ని పరిశీలనగా చూసింది. రూమ్‌లో రాజేష్ ఒక్కడే ఉన్నాడన్న విషయం వెంటనే అర్థమయిపోయింది.

అంతేకాదు, బెడ్‌పై మల్లెలు చల్లబడి ఉన్నాయి. ఓ చక్కని పరిమళం గదంతా వ్యాపించి ఉంది.

వెనువెంటనే ఓ ఇబ్బందికరమైన భావం మనసులో కదలాడింది. 'తనెంతో ఇష్టపడే రాజేష్ తనను రమ్మన్నాడని మరో ఆలోచన లేకుండా అక్కడికి వచ్చిందేగానీ, ఈ వాతావరణం చూస్తుంటే కొద్దిగా అనుమానం కలుగుతోంది..'

ఆమె తలెత్తి రాజేష్ ముఖంలోకి చూసింది. ఆమె చూపులు గ్రహించినట్టుగా అతడు నవ్వుతూ తలాడించాడు.

''నీ ఊహ నిజమే నిరుపమా...నిన్ను ఈ గదికి ఎందుకు రమ్మన్నానో, ఈ గదిలోని అలంకరణ చూసే నువ్వు అర్థం చేసుకున్నట్టున్నావ్..సో! నీకు అర్థమయ్యేలా చెప్పాల్సిన బాధ నాకు తప్పింది''

నిరుపమ కళ్ళు విస్ఫారితాలయ్యాయి.

'కాలేజీలో చదువుకునేప్పుడు తను రాజేష్‌తో చాలా చనువుగానే తిరిగేది. ఇద్దరూ కలిసి సినిమాలకి, షికార్లకి, పార్కులకి తిరిగేవారు. పక్కపక్కనే కూర్చున్నప్పుడు ఆ స్పర్శ తనువులో చలనం కలిగించినా, హద్దుదాటలేదెప్పుడూ. కానీ ఇప్పుడు రాజేష్..అందులోనూ తనకు పెళ్ళయిందని తెలిసాక కూడా...?!!' అలాంటి పరిస్థితిని ఆమె ఊహించలేకపోతోంది.

సరిగ్గా అప్పుడే అతడి చేతులు ఆమె నడుము మీద వాలాయి. ఆ చేతులు పూదండలా మారి తన నడుమును అతడికి మరింత దగ్గర చేస్తుంటే ఆమె నిశ్చలంగా ఉండిపోయింది.

అతడి నిశ్వాసపు వేడిసెగ మెడను తాకిన మరు నిముషంలోనే తల కూడా భుజం మీద వాలింది.

రాజేష్ గొంతు మత్తుగా పలికింది. ''నిరుపమా! ఈ క్షణం నాకెంత ఆనందంగా ఉందో తెలుసా? ప్రేమకు పరాకాష్టస్థితిని చేరుకోబోతున్నాం మనం. ఒకరికొకరు మనస్ఫూర్తిగా అర్పించుకుని, మధురమైన జ్ఞాపకంగా మలచుకోబోతున్నాం..''

అతడేదేదో మాట్లాడేస్తూ ఉన్నాడు. ఆ మాటలు వినిపిస్తూనే ఉన్నా మెదడు వాటిని గ్రహించే స్థితిలో లేదు.

ఊహాతీతమయిన పరిస్థితి కావటంతో షాక్‌లో ఉన్న ఆమెకు మెల్లగా వాస్తవ స్థితి అర్థం కాసాగింది. ఏమిటిది? రాజేష్ ఇంత దారుణాతిదారుణంగా ప్రవర్తిస్తున్నాడేమిటి? పెళ్ళయిన ఆడదని తెలిసి కూడా ఇతడిలా...

ఇంకా కొన్ని క్షణాలు గడిస్తే అతడిని ఆపడం కష్టమని తెలియగానే నిరుపమ ఒక్కసారిగా విదిలించుకుంది. తనకు అంత శక్తి ఉన్నట్టు ఆమెకే తెలియదు.

కిందపడ్డ రాజేష్ కొద్ది క్షణాలు అయోమయంగా ఆమెనే చూసాక, లేచి నెమ్మదిగా దగ్గరగా వచ్చాడు. ''నిరుపమా! ఏమిటిది? నేనంటే నీకిష్టంలేదా?''

ఆమె ఇంచుమించు అరిచినట్టే అంది '' ఇష్టం కాదు! ప్రేమ..ప్రేముంది..కాని..కాని ప్రేముంది కదా అని ఇలా..నా వల్ల కాదు''

నిరుపమ మనసులోని సంఘర్షణను అర్థం చేసుకున్నట్టుగా అతడు భుజాలెగరేసి పలికాడు ''ఇందులో తప్పేముంది? ప్రేమకు లక్ష్యం పెళ్ళి. పెళ్ళి ద్వారా జరిగేది ఇదే. పెద్దలు మన పెళ్ళి జరగకుండా ఆపగలిగారు గాని, పెళ్ళి తర్వాత జరిగే దాన్ని మన మధ్య జరగకుండా ఆపలేరుకదా? మన ప్రేమ ఫలాన్ని మనం..మనం ఇలా అనుభవిద్దాం''

ఆమె బలంగా ఊపిరి పీల్చుకుని పదిహేను సెకనులు ఆగాక చెప్పింది. ''ఇప్పటివరకూ నేను నిన్ను ఊహించుకున్నది వేరు. ఇప్పుడు నాకు కనిపిస్తున్న రూపం వేరు..సారీ..''

నిరుపమ వడివడిగా బయటకు నడిచింది.

ఆ రాత్రి శ్రీహర్ష తనను దగ్గరకు తీసుకున్నప్పుడు నిరుపమకు ఉదయం జరిగిన సంఘటన గుర్తుకొచ్చింది. అప్పటివరకూ రాజేష్ తలపులు మధురంగా ఉండేవి కాని ఇప్పుడు అతడు జ్ఞాపకం వస్తే చాలు చాలా ఇబ్బందికరమైన భావం మనసులో కదలాడుతోంది. మనసెప్పుడూ ఇబ్బందికరమైన భావాన్ని పక్కన పెట్టాలనే అనుకుంటుంది.

ఆమె తన తలపుల్లోంచి రాజేష్‌ని 'తప్పించి శ్రీహర్షను నిలుపుకోవడానికి ప్రయత్నించసాగింది. ఆ ప్రయత్నంలో ఈరోజు కాకపోయినా, రేపయినా ఆమె సక్సెస్ కాగలదు.

ఆ విషయం తెలుసు కాబట్టే రాజేష్, తన పట్ల ఆమెకు అసహ్యం కలిగేలా చేసాడు.

ప్రేమనేది ఒక మధురమైన భావన.

పెళ్లనేది వాస్తవం. మధురమైన ఊహలపల్లకిలో ఊరేగుతూ వాస్తవం మరిచిపోతే అది ప్రమాదం. మనిషి వాస్తవంలోకి దిగి రావాలంటే మధురమైన ఊహకి బాధపెట్టే ముగింపు ఉండాలి. రాజేష్ తన ప్రేమకథకు అలాంటి ముగింపునే ఇచ్చాడు. అతను ఆ ముగింపుని మనస్ఫూర్తిగా, గాఢంగా కోరుకున్నాడు కూడా!

తనకు చెడుముద్ర పడినా తను ప్రేమించిన వాళ్లకు మంచి జరగాలని కోరుకుంటుంది నిజమైన ప్రేమ.

☆